

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 31 | జనవరి | 2026 | పేజీలు : 17




# జనసంద్రం మేడారం

తల్లులకు మొక్కులు

సమ్మక్క, సారలమ్మ కు చీరె, సారె, ఒడి బియ్యం, బంగారం సమర్పించుకున్న భక్తులు

మేడారం (సూర్య బ్యూరో), జనవరి 30, మేజర్ న్యూస్, మేడారం వనమంతా జన సంద్రమైంది. తల్లుల నామ స్మరణ తో కోండా , కొన, వాగూ, వంక దరు వేస్తున్నాయి. వెదురు కర్రలే దైవాలుగా గద్దెలే గర్భగుడులుగా పసుపు, కుంకుమలే వజ్రాభరణాలుగా బెల్లమే నిలువెత్తు బంగా రంగా , ఒడి బియ్యమే పరమాన్నంగా ,

మిగతా 2లో..

## శ్రీసమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు

తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించిన రాష్ట్ర గవర్నర్



2 లో



2 లో

## అంతా (ట్రా)ఫికరె!!

తాడ్వాయి నుంచి పస్రా వరకు ట్రాఫిక్ జామ్

వాహనాల్లో ఇరుక్కపోయిన జనం..

కిలోమీటర్ల పొడవునా గంటల తరబడి..


## ముగిసిన నామినేషన్ల పర్వం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీగా నామినేషన్లు

పలు వార్డుల్లో టికెట్ల కోసం పోటా పోటీ

తమకే అభ్యర్థిత్వం దక్కుతుందన్న ధీమాతో నామినేషన్లు

రెబల్ గానైనా బరిలో ఉంటామంటున్న ఆశావహులు



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 30, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం శుక్ర వారం ముగిసింది. ఎన్నికల బరి లో నిలిచేందుకు చివరి రోజు భారీ సంఖ్యలో నామినేషన్ల దాఖలు చేశారు. ఒక్కో వార్డులో ఒకే పార్టీకి చెందిన ఇద్దరు, ముగ్గురు నామి నేషన్లు వేశారు

మిగతా 8లో..



## శ్రీసమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు

### తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించిన రాష్ట్ర గవర్నర్



మేడారం (సూర్య బ్యూరో), జనవరి 30, మేజర్ న్యూస్, శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ లను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు హెలికాప్టర్ ద్వారా విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కు మంత్రి సీతక్క, కలెక్టర్ టిఎస్ దివాకర్ , అధికారులు, పోలీస్



అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనానికి విచ్చేసిన గవర్నర్ తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించారు



# జనసంద్రం మేడారం

మొదటి పేజీ తరువాయి..

చీర ముక్క, రైక బట్టలే సారెలుగా మారి తల్లులకు సమర్పించే అపూర్వ ఆధ్యాత్మిక మహోత్సవం మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర భక్తి పారవశ్యంతో అట్టహాసంగా కొనసాగుతుంది. వన దేవత... మన దేవత... జన దేవత అంటూ అపార విశ్వాసంతో కోట్లాది భక్తుల హృదయాలను ఏకం చేసే ఈ ప్రపంచ ప్రసిద్ధి గాంచిన జాతర కు దేశం నలుమూలలతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తజనం మేడారానికి తరలి వస్తున్నారు.

### కిక్కిరిసిన జాతర ప్రాంగంణం...

సమ్మక్క సారలమ్మ ను దర్శించుకునేందుకు శుక్రవారం భక్తులు భారీగానే తరలి వచ్చారు. జంపన్నవాగు, గద్దెల ప్రాంగణం, చిలకలగుట్ట పరిసర ప్రాంతాలు ఎటూ చూసినా జనం కిక్కిరిసి కనిపించింది. కుటుంబ సమేతంగా మేడారానికి వచ్చిన వారు తప్పిపోకుండా ఉండేందుకు కర్రలకు జెండాలు, బెలూన్స్ , వాటర్ బాటిళ్ల ను గుర్తుగా పెట్టుకొని ముందుకు సాగారు. జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించే క్రమంలో శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. ఉహించని విధంగా భక్తులు అధిక సంఖ్య లో తరలి రావడంతో ఎక్కడ చూసినా జనమే కనిపించారు. వన దేవతల గద్దెల ప్రాంగణం భక్తులు సమర్పించిన బంగారంతో కళకళలాడింది. ప్రశాంత వాతావరణంలో తల్లుల దర్శనా లు సజావుగా కొనసాగుతున్నాయి. భారీ రద్దీ ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం , పోలీస్ శాఖ సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాయి. ట్రాఫిక్ నియంత్రణ , క్యూ లైన్ నిర్వహణ, భక్తుల భద్రత పై ప్రత్యేక దృష్టి సారించారు. జంపన్న వాగులో పుణ్య స్నానాలతో భక్తుల సందడి



నెలకొనగా, గద్దెల వద్ద భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

### ప్రముఖుల దర్శనాలు...

శుక్రవారం శ్రీ సమ్మక్క సారలమ్మలను పలువురు ప్రముఖులు దర్శించుకుని మొక్కులు సమర్పించు కున్నారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిలువెత్తు బంగారం సమర్పించి ప్రత్యేక పూ జలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి తల్లులను దర్శించకున్నారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పాయం వెంకటేశ్వర్లు, గండ్ర సత్యనారాయణ రావు అమ్మ వార్ల ను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. బ్రిటిష్ డిప్యూటి హై కమిషన్ గ్యారత్ వెన్ ఓవెన్ సమ్మక్క, సారలమ్మ లకు తులాభారం సమర్పించి తల్లులను దర్శించుకున్నారు.





# అంతా (ట్రా)ఫికరే!

### తాడ్వాయి నుంచి పస్రా వరకు ట్రాఫిక్ జామ్

### వాహనాల్లో ఇరుక్కపోయిన జనం

### కిలోమీటర్ల పొడవునా గంటల తరబడి

మేడారం బృందం జనవరి 30మేజర్ న్యూస్ సూర్య : అంతా ట్రాఫిక్ ఫికరే నెలకుంది. జనసందోహమె ఎక్కడ చూసిన రోడ్లన్ని వాహనాలతొ నిండి పోయయి. పస్రానుంచి తాడ్వాయి దాక రోడ్డుపై ఓవైపునబస్సులు, మరొకవైపున ప్రవేటువాహనాలు కదలకుండా నిలిచాయి.ఒకవైపున కూడ వాహనాలు కదలకుండా ఉన్నాయి.మేడారం మహజాతరకు శుక్రవారం భారీగా తరలి రావడంతో వాహనాలు నిలిచిపోయి ఉండటం ఇబ్బందికరంగా మారింది. వాహనాలు ఆగిపోయి ఉండటం అందులొ ఉన్నజనాలు ఇబ్బందులుపడ్డారు. దాహంవేసి ఆకలితొ అలమటించారు. గంటలతరబడి వాహనాలలోనె ఉండిపొయి తాగడానికి మంచినీళ్లు కూడచేతుల్లొ లేకనోరంతా ఆరిపోయి పిల్లలు అలమటించారు. గతనుభవాలను భక్తులు గుర్తుచేసుకున్నారు. ఈవిధంగా ఉండటం రోడ్డుపోడవునా పోలీసులు ఉన్నప్పటికి వాహనాలు కదలకపోవడం మేడారం భక్తులకు శాపంగా మారింది .మూడవరోజున జనప్రవాహం అధికంగా పెరిగింది. రాష్టం నలుమూలల నుంచి యెకాకుండా పొరుగురాష్టాల ప్రముఖులు, రాజకీయనాయకులు తరలి రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.



# సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ప్రముఖులు



మేడారం బృందం జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య: శుక్రవారం మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో పలువురు ప్రముఖులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు.రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,రాష్ట్ర పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ కుటుంబ సమేతంగా అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు.రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ సైతం అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఎంపీ బలరాం నాయక్,పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్,భూపాల్ పల్లి











శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ మేడారం జాతరను సందర్శించి అమ్మవారు దర్శనం చేసుకున్నారు.పొలిటికల్ ఎకనామిక్ అడ్వైజర్ నళిని రఘురాం రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా అమ్మ వార్లకు మొక్కలు చెల్లించారు.బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ గ్యారత్ వెన్ వుమెన్ అమ్మవారి దర్శనం చేసుకున్నారు.బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ కు గద్దెల వద్ద జరిగిన నూతన కట్టడాలు అభివృద్ధి గురించి అందులోని విశేషాలు గురించి మంత్రి సీతక్క వివరించారు.









## మేడారం జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న (జోగిని) హిజ్రాలు

మేడారం బృందం జనవరి 30 మెజర్ న్యూస్ సూర్య: మేడారం జాతర అంటేనే దేశం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారు కోరిన కోర్కెలు తీర్చి కొంగు బంగారంగా నిలుస్తున్న వనదేవతల జాతరలో హిజ్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు.సమ్మక్క సారలమ్మ ల జాతర మొదలవగానే హిజ్రాలు వారి కుటుంబ సమేతంగా మేడారం చేరుకొని వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ సమ్మక్క తల్లి నీ ఆవాహన చేసుకుని కుటుంబ సభ్యులతో డప్పు చప్పుళ్ళ నడుమ మట్టితో అమ్మవార్ల గద్దెలను





ఏర్పాటు చేసి బంగారం (బెల్లం), మద్యం సమర్పించి కోళ్ళను,మేకలను బలి ఇస్తు అమ్మవార్లను పూజిస్తారనీ తెలిపారు.చిలకల గుట్ట నుండి సమ్మక్క రాక సందర్భంగా దారి వెంట రంగు రంగుల ముగ్గులు (పట్నాలు) వేసి అమ్మవార్లకు స్వాగతం పలుకుతూ సమ్మక్క తల్లి గద్దెలకు చేరుకున్న తర్వాత ఓడి బియ్యం,బంగారం (బెల్లం) , కొబ్బరి కాయలు సమర్పింస్తారని ,ఇలా మేడారం జాతరలో వనదేవతలకు పూజలు నిర్వహించడం వల్ల తాము కోరిన కోర్కెలు తీరుతాయని ప్రగాఢంగా విశ్వసిస్తుంటారు.



## మహా జాతర లో సింగరేణి రెస్క్యూ సేవలు

మేడారం బృందం జనవరి 30మేజర్ న్యూస్ సూర్య : మేడారం జాతర లో సమ్మక్క సారలమ్మ దర్శనార్థం రోజు లక్షల సంఖ్యలో భక్తులు వచ్చి తమ మొక్కలు చెల్లించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో జాతర లో సింగరేణి రెస్క్యూ సిబ్బంది అద్భుతమైన సేవలు అందిస్తున్నారు. సుమారు 40 మంది సింగరేణి రెస్క్యూ సిబ్బంది మూడు బ్యాచులుగా విడిపోయి గద్దెల ప్రాంగణంలో భక్తులు విసిరిన కొబ్బరి చిప్పలు, బెల్లం ఉండలు తగిలి గాయాలపాలైన వారిని గద్దెల ప్రాంగణంలో అనారోగ్యంతో అస్వస్థతకు గురైన భక్తులకు సహాయక చర్యలు అందిస్తూ వారిని ఆసుపత్రికి అంబులెన్స్ వద్దకు చేరుస్తున్నారు. ఈ సహాయక చర్యలు వలన భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి రెస్క్యూ సిబ్బంది ప్రతి మేడారం జాతర కు సేవలు అందించడం అనవాయితీగా వస్తుందని రెస్క్యూ సిబ్బంది తెలిపారు.







## జంపన్న వాగులో పుణ్య స్నానాలతో భక్తుల సందడి గద్దెల వద్ద భక్తుల భక్తి పారవశ్యం

# పులకించిన భక్త జనం




మేడారం (సూర్య బ్యూరో),జనవరి 30, మేజర్ న్యూస్, వెదురు కర్రలే దైవాలుగా ... గద్దెలే గర్భగుడులుగా ...పసుపు, కుంకుమలే వజ్రాభరణాలుగా ... బెల్లమే నిలువెత్తు బంగారంగా ఒడి బియ్యమే పరమాన్నంగా చీర ముక్క, రైక బట్టలే సారెలుగా తల్లులకు సమర్పించేందుకు తన్మయత్వంతో తరలివచ్చే తెలంగాణ జాతర మేడారం జాతర . జంపన్న వాగులో పుణ్య స్నానాలతో భ క్తుల సందడి నెలకొంది. భక్తులతో కిక్కిరిసిన జాతర ప్రాంగణం, ఎటు చూసినా భక్తులే , క్యూ లైన్లలో భక్తుల బారులు, ప్రశాంతంగా సాగుతున్న తల్లుల దర్శనాలు .



















# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### గుర్రంపేట మిని మేడారం జాతరలో కలెక్టర్ ప్రత్యేక పూజలు

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 30 మేజర్ న్యూస్: గుర్రంపేట మినీ మేడారం జాతరలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శుక్రవారం భూపాలపల్లి మండలం గుర్రంపేటలో నిర్వహిస్తున్న శ్రీ సమ్మక్క,సారలమ్మ మిని మేడారం జాతరను జిల్లా కలెక్టర్





రాహుల్ శర్మ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు సంప్రదాయబద్ధంగా మేళతాళాలతో కలెక్టర్కు ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి బంగారం చెల్లించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భక్తుల భద్రత, పారిశుధ్యం, త్రాగునీరు, వైద్య సేవలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతరను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ హరికృష్ణ, తహసీల్దార్ శ్రీనివాసు, ఎంపిడిఓ తరుణ్ ప్రసాద్ గుర్రంపేట సర్పంచ్ కోడూరు రమేష్ గౌడ్ తో పాటు ఇతర అధికారులు, ఆలయ సిబ్బంది, పూజారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి తాత్కాలిక రద్దు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 30 మేజర్ న్యూస్: మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కొనసాగుతున్న నేప థ్యంలో, ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు .జిల్లా యంత్రాంగం మొత్తం పురపాలక ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తైన అనంతరం, ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్ర మాన్ని యథావిధిగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

# సీనియర్ ఐఏఎస్ అధికారి రఘునందన్ రావును మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్

వరంగల్, జనవరి 30, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎస్ టి చీఫ్ కమిషనర్ రఘునందన్ రావు ను శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్





సత్య శారద,మర్యాద పూర్వకంగా కలసి మొక్కను అందించి ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమ తదితరులు పాల్గొన్నారు.

# నేను బరిలో ఉన్న ఆశీర్వదించండి

### 15 వ వార్డు అభ్యర్థి బొల్లు లక్ష్మి

స్టేషన్ ఘనపూర్, జనవరి 30,మేజర్ న్యూస్ (సూర్య): స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 15 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని బొల్లు లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా బొల్లు లక్ష్మి మాట్లాడుతూ వార్డు లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. వార్డును అభివృద్ధి పథంలో ముందుంచుతానని తెలిపారు.కావున వార్డువార్డు ప్రజలు తననుఆశీర్వదించి గెలిపించాలనిచాలని ఆమె కోరారు.




# సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తుల సౌకర్యార్థం ఎమ్మెల్యే సొంత నిధులతో అభివృద్ధి పనులు

తరిగొప్పుల డిసెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతరను పురస్కరించుకుని భక్తుల రక్షణ, సౌకర్యమే ధ్యేయంగా స్థానిక టిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా, తన సొంత ఖర్చులతో (లక్ష రూపాయలు) జాతర ప్రాంగణంలో అత్యాధునిక 16 హైమాస్ట్ లైట్లను మరియు క్రమశిక్షణతో కూడిన దర్శనం కోసం అమ్మవారి గద్దెల చుట్టూ స్టీల్ గ్రిల్స్ను ఏర్పాటు చేయించారు.జాతరకు వచ్చే భక్తులకు రాత్రి సమయంలో వెలుతురు సమస్య ఉండకూడదని, తెలిపారు తరిగొప్పుల మండలంలోని





ఏడు పోచమ్మ దేవాలయం వద్ద వెలిసిన సమ్మక్క సారలమ్మ జాతరకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై బంగారం (బెల్లం) ను సమర్పించి ప్రత్యేకమైన పూజలు చేశారు వారు మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు అభివృద్ధి సుఖ సంతోషాలతో అందరూ బాగుండాలని అమ్మవార్లను ప్రార్థించారు ఈ కార్యక్రమంలోస్థానిక సర్పంచులు కుర్రె మల్లయ్య మరియు భూక్య రవి నాయక్ జాతర కమిటీ చైర్మన్ ఎదునూరి చంద్రయ్య వైస్ చైర్మన్ సోమ్లా ఆఖి మండల అధ్యక్షుడు పింగళి జగన్మోహన్ రెడ్డి మండల నాయకులు



ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి జూమ్లాల్ మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్ తెరాస నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఎమ్మెల్యే ఈ దాతృత్వాన్ని భక్తులు మరియు స్థానిక ప్రజలు వారిని కొనియాడుతున్నారు.

# రూపుదిద్దుకుంటున్న మేడారం



మేడారం బృందం 30 జనవరి మెజర్ న్యూస్ సూర్య: ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు.తెలంగాణ కుంభమేళాగా పిలవబడే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తుల సందడి నెలకొంది. రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఈ ఏడాది ప్రభుత్వం, అధికారులు చేసిన అత్యుత్తమ ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## త్వరితగతిన దర్శనం

గత ఏళ్లతో పోలిస్తే ఈసారి దర్శనం చాలా వేగంగా జరుగుతోందని భక్తులు తెలిపారు. గతంలో 5-6 గంటలు పట్టే దర్శనం ఈసారి కేవలం 2 గంటల్లోనే పూర్తవుతోందని మంచిర్యాల నుండి వచ్చిన భాను చందర్ దేవరకొండ దంపతులు పేర్కొన్నారు.

## మెరుగైన మౌలిక వసతులు

రోడ్ల విస్తరణ, రవాణా సౌకర్యాలు, తాగునీటి ఏర్పాట్లు చాలా బాగున్నాయని భక్తులు కొనియాడారు. గోదావరిఖని నుండి వచ్చిన పుష్ప మాట్లాడుతూ, గతేడాది కంటే ఈ ఏడాది వసతులు ఎంతో బ్రహ్మాండంగా ఉన్నాయని తెలిపారు.

**వనదేవతలకు తనివి తీరమొక్కులు..**

**ఎటు చూసినా భక్తజన సందోహం.**

**కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ ,పగిడిద్దరాజు గోవిందరాజు.**

**మేడారం జాతరలో భక్తుల కోలాహలం**

**ఏర్పాట్లపై సర్వత్రా హర్షం**





## పోలీస్ యంత్రాంగం సహకారం

ట్రాఫిక్ నియంత్రణ , భక్తుల క్యూ లైన్ల నిర్వహణలో పోలీస్ యంత్రాంగం అందిస్తున్న సహకారం అభినందనీయమని విజయవాడ నుండి వచ్చిన నిజాం మొహిద్దీన్ బృందం తెలిపింది.

## గ్రామీణ ప్రాంతాల నుండి భక్తుల రాక

కాగజ్నగర్, బురదగూడ వంటి మారుమూల గ్రామాల నుండి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దాదాపు 50 మందితో కలిసి బస్సులో వచ్చిన భక్తులు,జాతరలో తమకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని సంతోషం వ్యక్తం చేశారు. సమ్మక్క-సారలమ్మ తల్లులపై ఉన్న అచంచల విశ్వాసంతో ప్రతి రెండేళ్లకు ఒకసారి వస్తున్నామని, ఈసారి దర్శన ఏర్పాట్లు మరియు శుభ్రత విషయంలో తీసుకున్న జాగ్రత్తలు తమకు ఎంతో తృప్తినిచ్చాయని భక్తులు ముక్తకంఠంతో చాటుతున్నారు.


















# వనదేవతలను దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



మేడారం (సూర్య బ్యూరో), జనవరి 30 మేజర్ న్యూస్: మేడారం సమ్మక్క–సారలమ్మ ల జాతరలో భాగంగా మంత్రి కొండా సురేఖ మొదట గట్టమ్మ తల్లిని దర్శించుకొని అనంతరం సమ్మక్క- సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజు, గద్దెల వద్ద తల్లులను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో చల్లగా వర్ధిల్లాలని ప్రార్థించారు. జాతరకు తరలి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రజా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు.







# వనదేవతలకు ఎమ్మెల్యే దంపతుల మొక్కులు



## మేడారం సమ్మక్క-సారలమ్మకు 71 కేజీల బంగారం సమర్పణ

భూపాలపల్లి రూరల్, జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ కుంభ మేళాగా పేరుగాంచిన మేడారం శ్రీ సమ్మక్క–సారలమ్మ మహాజాతరలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు శుక్రవారం వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన బరువుకు సమానంగా 71 కేజీల బెల్లాన్ని (బంగారం) వనదేవతలకు నైవేద్యంగా సమర్పించారు. గిరిజన సంప్రదాయం ప్రకారం బెల్లాన్ని బంగారంగా భావించి సమర్పించడం మేడారం జాతరలో ప్రత్యేక ఆచారమని తెలిపారు.గట్టమ్మ తల్లిని దర్శించిన ఎమ్మెల్యే దంపతులుమేడారం వెళ్లే ముందు ములుగు సమీపంలోని గట్టమ్మ తల్లిని ఎమ్మెల్యే దంపతులు దర్శించుకున్నారు. అధికారులు, పూజారులు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిధంగాకమలాపూర్ మినీ మేడారం జాతరలో ఎమ్మెల్యే పాల్గొన్నారు భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామ శివారులో జరుగుతున్న శ్రీ సమ్మక్క–సారలమ్మ మినీ మేడారం జాతరలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.







## సమ్మక్క సారలమ్మ ను దర్శించుకున్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

మేడారం (సూర్య బ్యూరో), జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య: మేడారం లో సమ్మక్క సారలమ్మ లను మాజీ గవర్నర్ బండారు దత్తా త్రేయ దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, సమ్మక్క సారలమ్మ లకు నిలువెత్తు బంగారం సమర్పించి రాష్ట్ర ప్రజల శాంతి, సమృద్ధి, సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు దత్తాత్రేయ కు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తుల తో స్నేహపూర్వకంగా మాట్లాడిన ఆయన, ధర్మం–సంస్కృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని అన్నారు.



## శ్రీ సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ గ్యార త్ వెన్ ఓవెన్



మేడారం ( సూర్య బ్యూరో) , జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య: బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ గ్యారత్ వెన్ ఓవెన్ మేడారం శ్రీ సమ్మక్క–సారలమ్మ ఆలయాన్ని సందర్శించారు.తులాభారం కార్యక్రమంలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించారు.సంప్రదాయ హ్యాండ్లూమ్ వస్త్రధారణలో రావడం అందరినీ ఆకట్టుకుంది. మేడారం మహా జాతర ప్రాధాన్యత, నూతనంగా నిర్మించిన గద్దెలు, ఆదివాసీ చరిత్ర, భక్తులకు కల్పించిన ఏర్పాట్లను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్ ఆయనకు వివరించారు. జాతర విశేషాలను ఆయన ఎంతో ఆసక్తిగా తిలకించారు.



# ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి




## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం

వరంగల్, జనవరి 30, మేజర్ న్యూస్ సూర్య: పురపాలక ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. 2వ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అనుసరించాల్సిన విధి విధానాలు, ఎన్నికల ఖర్చుల నియంత్రణపై చర్చించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఎన్నికల ఖర్చులకు సంబంధించిన రేట్ చార్టు ఖరారు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కో పార్టీ అభ్యర్థి లక్ష రూపాయల కంటే ఎక్కువ ఖర్చు చేయకూడదని స్పష్టం చేశారు. అలాగే చేసిన ప్రతి ఖర్చును లెక్కల రూపంలో నమోదు చేసి, సంబంధిత అధికారులకు సమర్పించాల్సిందిగా సూచించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమ, డీపీవో కల్పన, బీఎస్పీ పార్టీ తరపున హరిశంకర్, వైఎస్సార్సీపీ తరపున రజినీకాంత్, బీఎస్పీ పార్టీ తరపున అనిల్ కుమార్, ఏఐ ఎం ఐ ఎం నుండి సయ్యద్ ఫైజుల్లా, తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన పరిశీలకులు




వర్ధన్నపేట జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య : మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల చివరి రోజైన శుక్రవారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎన్నికల పరిశీలనా అధికరిప వీరారెడ్డి పరిశీలించారు.నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగుతున్న తీరును గమనించిన కలెక్టర్, అభ్యర్థులు మరియు వారి ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణ, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ల పనితీరును పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఎన్నికలలో పోటి చేసే వివిధ పార్టీ అభ్యర్థులు ఎన్నికలలో నిబందనలకు లోబడి ప్రవర్తించాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణలో అధికారులు నిబంధల మేరకు మాత్రమే నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సుమ, మున్సిపల్ కమీషనర్ ఇమ్మడి సుధీర్కుమార్, తహశీల్దార్ విజయ్ సాగర్ ఎంపిడివో వెంకటరమణ, వర్ధన్నపేట స్పెషల్ ఆఫీసర్ రమేష్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం

మొదటి పేజీ తరువాయి..

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 36 వార్డులకు గాను 357 నామినేషన్లు వేశారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులకు గాను 215 నామినేషన్లు వేసినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా తొర్రూర్ మున్సిపాలిటి పరిధిలో 16వార్డులకు గాను 144 నామినేషన్లు పడినట్లు అధికారులు తెలిపారు. ఒక్కో వార్డులో పార్టీ టికెట్ ఆశించే వారు ఇద్దరు , ముగ్గురు ఉండడంతో నేతలకు తలనొప్పిగా మారిందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

### నామినేషపన్లు... ప్రచారం..

ఎన్నికలకు ఎక్కువ సమయం లేకపోవడం తో నామినేషన్లు వేసిన వారంతా ప్రచార రంగంలోకి దూకారు. చాలా మంది ఇంటింటికి తిరుగు తు న్నారు. మాట ఇవ్వాలంటూ సెంటిమెంట్ ను ప్రయోగిస్తూ కొందరు ఓట్లు అభ్యర్థిస్తున్నారు. టికెట్ వచ్చిన వారు ఇంటింట ప్రచారంలో నిమగ్నమై ఉండగా టికెట్ కోసం ప్రయత్నాలు చేసే వారు తమకే టికెట్ వస్తుందని ఒక వేళ రాని పక్షంలోనూ బరిలో ఉంటామంటూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఇదిలా ఉండగా చాల మంది పార్టీ టికెట్టు దక్కకపోతే రెబల్ గానైనా బరిలో ఉండే విధంగా మరో సెట్ నామినేషన్లు కూడా దాఖలు చేశారు. దీంతో పార్టీ టికెట్లు దక్కని వారిలో నామినేషన్ ఉపసం హరింప చేయడం ముఖ్య నేతలకు ఇబ్బందికరంగా మారునుందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. పార్టీ అభ్యర్థిని ప్రకటించిన తరువాత మిగితా వారితో నామినేషన్లు ఉప సంహరింప చేయడం ఆయా పార్టీల నేతలకు సవాల్ గా మారనుందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

# భక్తి పారవశ్యంతో కొనసాగుతున్న తల్లుల మొక్కులు

## భారీగా తరలి వచ్చిన భక్తులు వన ప్రవేశంతో నేటితో ముగియనున్న పూరేడు గుట్ట జాతర



చిట్యాల, జనవరి 30 మేజర్ న్యూస్: మండలంలోని వెంచరామి కాల్వపల్లి శివారులో జరుగుతున్న పూరేడు గుట్ట సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతరకు భక్తులు పోటెత్తారు. జాతరకు కరీంనగర్ పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలోని వివిధ మండలాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. శివ సత్తుల పూనకాలతో పూరేటి గుట్ట హోరెత్తింది. పూజారులు బుధవారం సారలమ్మ ను, గురువారం సమ్మక్కను భక్తి పారవశ్యంతో గద్దెలపై చేర్చడంతో శుక్రవారం జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు మానేరు వాగులో స్నానాలు చేసి కుటుంబ సభ్యులతో కలిసి జాతరకు చేరుకున్నారు. తమ ఇష్ట దేవతలైన సమ్మక్క సారలమ్మ లను దర్శించుకుని మహిళలు తమ వెంట తెచ్చుకున్న ఒడి బియ్యం, ఏత్తు బెల్లాళ్లతో సమర్పించుకొని చల్లగా చూడు తల్లి అంటు వేడుకున్నారు. సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద పూజారులు కమిటీ నిర్వాహకులు తమ ఇష్ట దేవతల కుంకుమ భరణి కోసం రాగ వారికి పసుపు, కుంకుమలను అందజేశారు. జాతరలో భక్తులకు వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యం లో వైద్య శిబిరాన్ని నిర్వహించి భక్తులకు వైద్య సేవలు అందించారు. జాతరలో స్థానిక తహశీల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎస్ఐ శ్రావణ్ కుమార్ ల పర్యవేక్షించారు. గత నాలుగు రోజుల నుంచి జరుగుతున్న జాతర చివరి ఘట్టం శనివారం సమ్మక్క సారలమ్మ లను సాదరంగా పన ప్రవేశం చేయడంతో జాతర ముగుస్తుందని జాతర కమిటీ చైర్మన్ నాయిని స్వామి, కమిటీ సభ్యులు కచ్చు రాజేశ్వరి, కళ్ళపల్లి చిన్న సదయ్య లు తెలిపారు.





# మంచి నేలలతో ఆరోగ్యకర పంటలు

### ఏవో - హరి ప్రసాద్ బాబు

### నేల ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన

గీసుగొండ జనవరి 30 మేజర్ న్యూస్ (సూర్య): మంచి నేలలతోనే ఆరోగ్యకరమైన పంటలు పండుతాయని గీసుగొండ మండల వ్యవసాయ అధికారి పి హరి ప్రసాద్ బాబు అన్నారు.పాఠశాల నేల ఆరోగ్య కార్యక్రమం (స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్)లో భాగంగా భారత ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరంలో దేశవ్యాప్తంగా 5000 పాఠశాలల్లో ఈ కార్యక్రమం అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.దీనిని వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ శాఖ (డి.ఎ అండ్ ఎఫ్ డబ్ల్యూ)పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం సహకారంతో నిర్వహిస్తోందని,స్థిరమైన వ్యవసాయ పద్ధతులు,భూమి సంరక్షణ కోసం 'నేల ఆరోగ్యం' యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థులలో అవగాహన కల్పించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం అని,తెలంగాణ రాష్ట్రానికి 2025-26 సంవత్సరానికి గాను 292 పాఠశాలల లక్ష్యాన్ని కేటాయించగా ఈ స్కీం క్రింద వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని వంచనగిరి (మోడల్ స్కూల్ )ఎంపికైందన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో 50 మంది విద్యార్థులను(5 బ్యాచ్లు,ఒక్కో బ్యాచ్కు 10 మంది) ఎస్ హెచ్ సి పోర్టల్లో






నమోదు చెయ్యాలని ఇందుకు 7,8,9,11వ తరగతి విద్యార్థులు మాత్రమే ఎంపిక చెయ్యాలని తెలిపారు.పాఠశాల సైన్స్ టీచర్ ఇన్చార్జ్ ఉండి మొబైల్లో 'సాయిల్ హెల్త్ కార్డు' యాప్ను డౌన్లోడ్ చేసి పాఠశాల సమీపంలోని రైతు పొలాల నుండి మట్టి నమూనాలను సేకరించేలా విద్యార్థులను సమూహాలుగా ఏర్పాటు చేయాలని,విద్యార్థులు మట్టి నమూనాలను సేకరించి పాఠశాలకు కేటాయించిన మట్టి పరీక్ష మరియు ఎరువుల సిఫార్సు కిట్ను ఉపయోగించి ఫలితాలను పోర్టల్లో నమోదుచేసే విధంగా చూడాలన్నారు.పోర్టల్ ద్వారా మట్టి నాణ్యతను బట్టి 6 రకాల పంటలకు అవసరమైన ఎరువుల సిఫార్సులతో కూడిన కార్డు తయారవుతుందన్నారు.విద్యార్థులు రైతులకు 'మట్టి ఆరోగ్య కార్డు'ను దానికి సంబంధించిన సలహాలను అందజేయడంతో ఈ కార్యక్రమం పూర్తి అవుతుందన్నారు.అనంతరం కె.వి.కె మామునూరు శాస్త్రవేత్త ఆర్ హర్ష వర్ధన్ రెడ్డి విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణ పద్ధతిపై ప్రాక్టికల్ గా చూపించారు.స్కూల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక ఎస్టిఆర్ఎఫ్ కిట్ ఉపయోగించి మట్టినమూనాను ఎలా విశ్లేశించి ఫలితాలు ఎలా రికార్డు చెయ్యాలో విద్యార్థులకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి.సునీత, సైన్స్ టీచర్ సుకథ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



కాటారం,అక్టోబర్ 03, మేజర్ సూర్య న్యూస్: ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 78వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలోని హమాలి సంఘం వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు కలిసి పులిహోర ప్యాకెట్, స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మద్ది నవీన్ కుమార్ మాట్లాడుతూ దేశానికి గాంధీ చేసిన సేవలను,ఆయన అహింస మార్గాన్ని కొనియాడుతూ,ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నాడు.వాసవి క్లబ్ కాటారం అధ్యక్షుడు మద్ది కమల మనోహర్ మాట్లాడుతూ అహింసా, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛా,స్వాతంత్రాలు అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నాడు.సర్వజన హితం నా మతం.. అంటరానితనాన్ని అంత: కలహాలను అంతం చేసేందుకు నా ఆయువు అంకితం అంటూ జాతిపిత మహాత్మా గాంధీ సందేశం ఇచ్చారు అని,నిత్యం అహింసాయుత మార్గంలో సత్యమే పరమావధిగా జీవించిన మహనీయుడు అని,అదే మార్గంలో భారతావనికి స్వాతంత్ర్యం సంపాదించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాటారం గ్రామ సర్పంచ్ పంతకాని సడవలి,ఉప సర్పంచ్ కొండగొర్ల బానయ్య,జయశంకర్



భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మద్ది నవీన్ కుమార్,కోశాధికారి దారం నంద కిషోర్,వాసవి క్లబ్ కాటారం అధ్యక్షుడు మద్ది కమల మనోహర్,ప్రధాన కార్యదర్శి అల్లాడి ఓం ప్రకాష్,కోశాధికారి మద్ది సంపత్,ఆర్యవైశ్య సంఘం సభ్యులు,వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



గీసుగొండ జనవరి 30 మేజర్ న్యూస్(సూర్య)మండల కేంద్రానికి చెందిన వీరగోని సారంగం,కందికొండ మొగిలి అనారోగ్య కారణాలతో మృతి చెందారు.వారి అంత్యక్రియల సహాయార్థం గీసుకొండ శ్రీమంతుడు పెగళ్లపాటి లక్ష్మీనారాయణ మృతుల కుటుంబాలకు రూ.5వేలు చొప్పున రూ.10వేలు ఆర్థిక సాయం పంపగా సోషల్ సర్వీస్ టీం ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురా రెడ్డి,సోషల్ సర్వీస్ టీమ్ ప్రతినిధి కర్ణకంటి రామ్మూర్తి మృతుల కుటుంబాలకు అందచేశారు.కార్యక్రమంలో ఈనాడు రిపోర్టర్ కోల కృష్ణమూర్తి,స్థానిక పెద్దలు వీరగొని పరుశ రాములు,సోషల్ సర్వీస్ టీం ప్రతినిధులు ముల్క సత్యనారాయణ,కత్తి వెంకటేశ్వర్లు, పసుల సంపత్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



మల్హార్, జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పెద్దతూండ్ల గ్రామ పరిధిలోని కిషన్రావుపల్లి గ్రామానికి చెందిన ఉస్కెమల్ల రాజ్ కుమార్ ఇటివల మృతి చెందగ శుక్రవారం జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి పెద్దతూండ్ల గ్రామ సర్పంచ్ బండారి నర్సింగ రావు, మాజీ ఎంపిపి చింతల పల్లి మలహాల్ రావు హజరై మృతుని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వార్డు సభ్యులు తాటికొండ కేశవచారి, బియ్యం శ్రీవాణి కుమార్, బియ్యని రాజమౌళి తదితరులు ఉన్నారు.

### గాంధీ మార్గం అనుసరణీయం

### వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ వర్ధంతి




జఫర్ ఘడ్, జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య:నేడు ప్రపంచంలోని వివిధ దేశాలమధ్య ఘర్షణపూరిత ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్న ఈ తరుణంలో మహాత్మాగాంధీ చూపిన శాంతి మార్గమే అనుసరణియమని వాసవీ క్లబ్ మండలశాఖ అధ్యక్షులు రేవూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి ని పురస్కరించుకొని శుక్రవారం క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్యులుఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ఆయన మాట్లాడుచూ గాంధీ సిద్ధాంతాలు కేవలం భారతీయులకే కాదని, ప్రపంచదేశాలకు దిక్సూచీ లాంటివని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ సభ్యులుబజ్జూరి సుధీర్ ,ఇమ్మడి అనీల్ ,దాంశెట్టి సోమన్న, శ్రవణ్ కుమార్ దొడ్డ రాజ్ కుమార్, బజ్జూరి మణి,బెలిదె హరిశంకర్ ,బజ్జూరి సంతోష్ ,బజ్జూరి రమేష్ ,పల్లా సుధాకర్ ,పట్టూరి శ్రీధర్ ,కొనిశెట్టి వెంకన్న,వేణు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో ముగిసిన మున్సిపల్ నామి నేషన్ల పర్వం

**సిపిఐ నుండి నామినేషన్ వేసిన నలుగురు అభ్యర్థులు**

**కాంగ్రెస్ తో కమ్యూనిస్టుల పొత్తు**

**నాలుగు వార్డుల్లో సిపిఐ పోటి**

**సిపిఐ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్**









భూపాలపల్లి, రూరల్ జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య:భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టులు పొత్తులో భాగంగా బలపరిచిన నలుగురు అభ్యర్థులతో పాటు 30 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని సిపీఐ జిల్లా కార్యదర్శి కొలిమి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్ర వారం మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ ప్రక్రియ ముగిసిన సందర్భంగా స్థానిక కొము రయ్య భవన్లో మీడియాతో మాట్లాడారు.. కమ్యూనిస్టులు కాంగ్రెస్ అధికార పార్టీతో పొత్తుపెట్టు కోవడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే మున్సిపల్ అభివృద్ధిని కోరి ఉమ్మడి కమ్యూనిస్టులు కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టు కోవడం జరిగిందని స్పష్టం చేశారు. నాలుగు వార్డులలో పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థులతో పాటు పొత్తు దర్మాన్ని పాటిస్తు 30 వార్డులలో అధిక కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకొని మున్సిపల్ చైర్మన్ వడవిని కాంగ్రెస్, కమ్యూనిస్టులు కైవసం చేసుకునే విధంగా ప్రతి కార్యకర్త అంకిత భావంతో పనిచేయాలని రాజ్ కుమార్ తెలిపారు.

**సిపిఐ నుండి నామినేషన్ వేసిన కౌన్సిలర్ అభ్యర్థులు వీరే :**

భూపాలపల్లి మున్సిపాలిటీలోని 30 వార్డులకు 2వ సాధారణ ఎన్నికల నామినేషన్ల పర్వం ముగిసింది.ఈ మున్సిపల్ ఎన్నికలో ఉమ్మడి కమ్యూనిస్టులకు కాంగ్రెస్ పొత్తు కుదిరి సిపిఐకి 5,7,24,28 నాలుగు వార్డులు, సిపిఎంకి 27 ఒక్క వార్డును కేటాయించారు.అందు భాగంగా సిపిఐ నుండి 5వ వార్డులో గంగ సరం శ్రీనివాస్, 7వ వార్డులో నూకల భూ లక్ష్మీచంద్రమౌళి, 24 వార్డు వేముల జ్యోతి శ్రీకాంత్,28 వార్డు సొత్కు ప్రవీణ్ కుమార్ లు శుక్ర వారం నాలుగు వార్డుల్లో నామినేషన్ వేశారు. అట్లాగే 27 వార్డు సీపీఎం నుండి ఎర్రం అనూష సతీష్ కుమార్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.వీరుపార్టీకోసం, ప్రజాసమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర ఉంది.గత మున్సిపల్ ఎన్నికల్లో రెండు వార్డులు సిపిఐ గెలుచుకోగా, ఈ సారీ మున్సిపల్ ఎన్నికల్లో 4 వార్డులు ఖచ్చితంగా సిపిఐ గెలుచుకునే అవకాశం ఉంది.




## కుష్టు వ్యాధి నిర్మాణాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

కాటారం, జనవరి 30, మేజర్ సూర్య న్యూస్: మహాత్మ గాంధీ ఆశయం మేరకు కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల విద్యాధికారిని డాక్టర్ మౌనిక అన్నారు. మహాత్మా గాంధీ 78వ వర్ధంతి వేడుకలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, కాటారం సబ్ సెంటర్లలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాల మేరకు కుష్టు బాధితులకు వివక్ష లేకుండా ప్రేమతో సేవ చేయాలని, సమాజంలో వ్యాధిపై అపోహలను తొలగించి అవగాహన పెంచాలని అన్నారు. ఈనెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. కుష్టు వ్యాధి మైకో బ్యాక్టీరియా అనే సూక్ష్మ క్రిమి ద్వారా సంక్రమించి సాధారణ వ్యాధి, కుష్టు వ్యాధి వంశాపారం పర్యం కాదు, కుష్టు వ్యాధి ఎవరికైనా రావచ్చు చర్మంపై గోధుమ రంగు, స్పర్శ లేని మచ్చలు, కుష్టు వ్యాధికి గుర్తుగా భావించి వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని



కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని డాక్టర్ మౌనిక, డాక్టర్ వందన, నర్సింగ్ ఆఫీసర్ కృపవరం, ఫార్మసిస్టు రైజ సుల్తానా, ఎక్రేస టెక్నీషియన్ మెర్సీ, ఆశాలు రాజేశ్వరి, లత తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర భక్తులకు మజ్జిగ పంపిణి



జఫర్ ఘడ్, జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య : మండలకేంద్రంలో జరుగుతున్న సమ్మక్క-సారాలమ్మ జాతరకు విచ్చేసిన భక్తులకు వాసవి క్లబ్ జఫర్ గడ్ శాఖ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేసారు.మండల కేంద్రంలో గత మూడు రోజులుగా సమ్మక్క-సారాలమ్మ జాతర కొనసాగుతున్నవి.చివరిరోజు సందర్భంగా వివిధ ప్రాంతాలనుండి పెద్ద ఎత్తున జాతరకు భక్తులు పోటెత్తారు.భక్తుల దాహార్తిని తీర్చేందుకుబ వాసవి క్లబ్ పీఎస్టీ నేతలు రేవూరి శ్రీనివాస్ ,బజ్ఝూరి సుధీర్ ,ఇమ్మడి అనీల్ మజ్జిగ వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జఫర్ గడ్ సర్పంచ్ మోహన్ రావుతో పాటు దాంశెట్టి సోమన్న,బజ్జూరిమణికాంత్ ఇమ్మడి అశోక్ ,దాంశెట్టి రామయ్య, గందె మూరళీ, ,శ్రీధర్ వెంకన్న,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులు నామినేషన్ దాఖల్



తొర్రూరు జనవరి 30 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో బి ఆర్.ఎస్.అభ్యర్థులుగా,మూడవరోజు 15 వ వార్డు నుండి చకిలేల. అలివేణి నాగరాజు, 14వ వార్డు అభ్యర్థిగా మడిపెద్ది స్రవంతి మల్లేష్, 9 వ వార్డ్ అభ్యర్థిగా కిన్నెర కవిత సతీష్ లు తమ వార్డుల కార్యకర్త లు నాయకు ల తో నామినేషన్ వేయడం జరిగినది. నామినేషన్ వేసిన అభ్యర్థులు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో తమ వార్డు ల లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ వార్డు అభివృద్ధికి తోడ్పడుతామని తెలిపారు. గతంలో తొమ్మిదో వార్డ్ అభ్యర్థిగా చకిలేల. అలివేణి నాగరాజు పోటీ చేసి అఖండ మెజార్టీతో గెలిచి వార్డు సభ్యులకు అందుబాటులో ఉండి వార్డును ఎంతగానో అభివృద్ధి చేశామని ఈ సారి 15 వ వార్డ్ అభ్యర్థి గా పోటీ చేస్తున్నా నాని వార్డు అభివృద్ధికి నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి సహకరిస్తామని తెలిపారు .తొమ్మిదో వార్డ్ ఎస్సీ జనరల్ కావడంతో కిన్నెర .కవిత సతీష్ ల కు అవకాశం లభించినదినీ. 9వ వార్డులో చఖిలేల మణిరాజ్ సహకారంతో వార్డ్ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. 14వ వార్డ్ నుండి గతంలో ఎన్నమనేని శ్రీనివాసరావు బిఆర్ఎఫ్ అభ్యర్థిగా గెలుపొందినారు శ్రీనివాస్ రావు సహకారం తో ఈసారి స్థానం బీసీ మహిళ కావడంతో 14 వ వార్డ్ లో మడిపెద్ది స్రవంతి మల్లేశము కు భారత రాష్ట్ర సమితి అవకాశం ఇచ్చినదినీ తెలిపారు. ఈ సందర్భంగా నామినేషన్ అభ్యర్థులు మాట్లాడు తూ అధిక మెజార్టీతో మమ్ములను గెలిపిస్తే అందుబాటులో ఉంటూ వార్డు,అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# తొర్రూర్ మున్సిపల్ ఎన్నికల్లో

# కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియలో

### పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





తొర్రూర్ జనవరి 30 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ మున్సిపల్ నామినేషన్ క్రియ శుక్రవారం తో ముగ్గియ్య నుండగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియలో పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి తొర్రూరుపట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. గత బిఆర్ఎస్ పాలనలో తొర్రూర్ మున్సిపాలిటీలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గ పరిధిలో 2000 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గత పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీ కార్యకర్తలకు అందించారని, ఆమె పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా, నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వర్తింపజేసి, ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేకుండా పనిచేస్తున్నామన్నారు. కావున తొర్రూర్ పట్టణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, మున్సిపల్ లో ఉన్న అన్ని సీట్లను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు భారీ విజయాన్ని అందించి, తొర్రూర్ పట్టణ కేంద్రాన్ని సుందరీకరించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో, 11వ వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పానుగోటి సోమేశ్వరరావు, 1 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి తాళ్లపల్లి శ్రీలత రమేష్ 9వ వార్డు కౌన్సిలర్ పంజా కల్పన, 14 వ వార్డు కౌన్సిలర్, అభ్యర్థి సోమ రజిని, ఐదో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి చాపల బాపురెడ్డి నాలుగో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి జలగం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి విజయ్ పాల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# రూపుదిద్దుకుంటున్న మేడారం



మేడారం బృందం 30 జనవరి మేజర్ న్యూస్ సూర్య: ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. తెలంగాణ కుంభమేళాగా పిలవబడే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తుల సందడి నెలకొంది. రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఈ ఏడాది ప్రభుత్వం, అధికారులు చేసిన అత్యుత్తమ ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### త్వరితగతిన దర్శనం

గత ఏళ్లతో పోలిస్తే ఈసారి దర్శనం చాలా వేగంగా జరుగుతోందని భక్తులు తెలిపారు. గతంలో 5-6 గంటలు పట్టే దర్శనం ఈసారి కేవలం 2 గంటల్లోనే పూర్తవుతోందని మంచిర్యాల నుండి వచ్చిన భాను చందర్ దేవరకొండ దంపతులు పేర్కొన్నారు.

### మెరుగైన మౌలిక వసతులు

**వనదేవతలకు తనివి తీరామొక్కులు**

**ఎటు చూసినా భక్తజన సందోహం**

**కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ ,పగిడిద్దరాజు గోవిందరాజు**

**మేడారం జాతరలో భక్తుల కోలాహలం - ఏర్పాట్లపై సర్వత్రా హర్షం**

రోడ్ల విస్తరణ, రవాణా సౌకర్యాలు, తాగునీటి ఏర్పాట్లు చాలా బాగున్నాయని భక్తులు కొనియాడారు. గోదావరిఖని నుండి వచ్చిన పుష్ప మాట్లాడుతూ, గతేడాది కంటే ఈ ఏడాది వసతులు ఎంతో బ్రహ్మాండంగా ఉన్నాయని తెలిపారు.

### పోలీస్ యంత్రాంగం సహకారం

ట్రాఫిక్ నియంత్రణ , భక్తుల క్యూ లైన్ల నిర్వహణలో పోలీస్ యంత్రాంగం అం దిస్తున్న సహకారం అభినందనీయమని విజయవాడ నుండి వచ్చిన నిజాం మొహిద్దీన్ బృందం తెలిపింది.

### గ్రామీణ ప్రాంతాల నుండి భక్తుల రాక

కాగజ్నగర్, బురదగూడ వంటి మారుమూల గ్రామాల నుండి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దాదాపు 50 మందితో కలిసి బస్సులో వచ్చిన భక్తులు,జాతరలో తమకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని సంతోషం వ్యక్తం చేశారు. సమ్మక్క-సారలమ్మ తల్లులపై ఉన్న అచంచల విశ్వాసంతో ప్రతి రెండేళ్లకు ఒకసారి వస్తున్నామని, ఈసారి దర్శన ఏర్పాట్లు మరియు శుభ్రత విషయంలో తీసుకున్న జాగ్రత్తలు తమకు ఎంతో తృప్తినిచ్చాయని భక్తులు ముక్తకంఠంతో చాటుతున్నారు.



## గాంధీజీ కి ఘన నివాళి

### తొర్రూర్ లో ఘనంగా గాంధీజీ78వ వర్ధంతి వేడుకలు

తొర్రూరు జనవరి 30 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక పట్టణ కేంద్రంలో జాతిపిత మాత్మ గాంధీ 78వ వర్ధంతి వేడుకలు శుక్రవారం పట్టణంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధుల వ్యాపారులు మాత్మ గాంధీ విగ్రహానికి పుష్ప మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరం పోర్టనలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత గణనీయమైనదని శాంతి మార్గంలే స్ఫూర్తిదాయకమని గాంధీజీ చూపిన మార్గంలో నడవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు పెరుమాళ్ళ చక్రపాణి ప్రధాన కార్యదర్శి కోశాధికారి చిదురాల శ్రీనివాస్, ఇమ్మడి రాంబాబు, సదాశివ రావు నాగ శివప్రసాద్,రేగురి శ్రీనివాస్,భాస్కర్, పురుషోత్తం, ప్రకాష్, వివిధ వ్యాపార వర్గాల వారు తదితరులు పాల్గొన్నారు.

### తొర్రూరు మున్సిపల్ లో 144 నామినేషన్లు దాఖల్

**ఎన్నికల జిల్లా సహాయ అధికారి వక్కల శ్యాంసుందర్**




తొర్రూర్ జనవరి 30 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక మున్సిపల్ పరిధిలో 16 వార్డులు ఉండగా ఎన్నికల నామినేషన్ ప్రక్రియ శుక్రవారం తో ముగియనుండడంతో అన్ని వార్డులకు కలిపి 144 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల జిల్లా సహాయ అధికారి వక్కల శ్యాంసుందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి 41 నామినేషన్లు, టిఆర్ఎస్ 51 బిజెపి 32 బి ఎస్ పి 3 సిపిఎం 5 ఇతర పార్టీలు 4 స్వతంత్ర అభ్యర్థులు 8 నామినేషన్ పత్రాలు దాఖలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగిందని ఆయన పత్రిక ప్రకటనలో తెలిపారు.

### దేశస్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన మహనీయుడు మహాత్మగాంధీ



వర్ధన్నపేట జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య : జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయూబ్, రాష్ట్ర టెస్కాబ్ మాజీ చైర్మన్ మార్నేని రవీందర్రావు, టీపీసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్రావు కర్యకర్తలతో కలిసి శుక్రవారం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సత్యం, అహింస, త్యాగం అనే విలువలతో దేశ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన మహనీయుడు మహాత్మగాంధీ అని కొనియాడారు. ఆయన ఆలోచనలు నేటికి కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకమని ప్రజాసేవలో నిజాయితీ, పాలనలో పారదర్శకత, సమాజంలో ఐక్యతే గాంధీజీకి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణరెడ్డి, మహమ్మద్ చోటే, అక్బర్, తదితరులు ఉన్నారు.

## మీ బిడ్డనై వస్తున్న... ఆదరించి.. గెలిపించండి...
## ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు..
## 26వవార్డును అన్నివిధాలా అభివృద్ధి చేస్తా..
## 26వవార్డు బిఆర్ ఎస్ అభ్యర్థి భూక్యా సరోజన రాము..





మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 30మేజర్ న్యూస్):మీ బిడ్డనై వస్తున్నా.. ఆదరించి గెలిపించాలని 26వవార్డు భారత రాష్ట్ర సమితి బలపరిచిన అభ్యర్థి భూక్యా సరోజన రాము అన్నారు.శుక్రవారం నామినేషన్ దాఖలు చివరి రోజు కావడంతో 26వవార్డు బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు,కాలనీ ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనతంరం ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆమె 26వవార్డు ఓటరు దేవుళ్ళు తనను ఆశీర్వదించి, అత్యధిక మోజార్టీతో గెలిపిస్తే వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.గిరిజన బిడ్డను ఎలాంటి స్వార్ధం ప్రయోజనం లేకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఆదరించి మున్సిపల్ ఎన్నికలలో 26వవార్డు బిఆర్ ఎస్ కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు వీరేందర్,రచ్చ రవి, మహేష్, శంకర్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వాకర్స్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలు.



హసన్‌పర్తి, జనవరి 30, మేజర్ న్యూస్ సూర్య).ఎర్రగట్టు గుట్ట వద్ద గల కిట్స్ కళాశాల ఆవరణలో శుక్రవారం కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, వాకర్లు పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ.. గాంధీజీ ఆదర్శాలు,సత్యం, అహింస, సరళత, క్రమశిక్షణ, సేవ నేటి సమాజానికి ఎంత ముఖ్యమో వివరించారు. ఆరోగ్యవంతమైన జీవనశైలి, మానసిక స్థైర్యం, సామాజిక ఐక్యత సాధించడంలో నడక ఒక ప్రభావవంతమైన సాధనమని, గాంధీజీ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో అనుసరించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.కార్యక్రమం కిట్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బొక్క కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమములో నాగమల్ల సుధీర్ (డిప్యూటీ గవర్నర్),వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్,జిల్లా సభ్యులు బోడా యోగేంద్ర, చీఫ్ అడ్వైజర్ శ్రీ గంగినేని రవికుమార్, శ్రీ ఎరుకొండ రమేష్, డైరెక్టర్ నంది శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్లు శ్రీ వెల్పుల తిరుపతి, శ్రీ చంద్రకర్ రెడ్డి, మాస్న కుమారస్వామి, డా. రాజయ్య, గంగారపు పాపయ్య తదితర అసోసియేషన్ నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# భక్తజన. సంద్రంగా..
# వట్టి వాగు సమ్మక్క సారలమ్మ జాతర...















### .వనం నిండా జనం వేలాదిగా తరలివచ్చిన భక్త జనం
### . అమ్మవార్లకు బోనాలను సమర్పించుకున్న పూజారులు
### .భక్తులతో కిక్కిరిసిన సమ్మక్క సారలమ్మ గద్దెలు

గూడూరు జనవరి 30 మేజర్ న్యూస్( సూర్య): మండలంలోని జగన్నాయకులగూడెం దామరవంచ మచ్చర్ల శివారు దట్టమైన అడవి ప్రాంతంలో చింతల గట్టు వట్టి వాగు ఒడ్డున వెలసిన సమ్మక్క సారలమ్మ జాతర మూడవరోజు అత్యంత వైభవంగా సాగింది శుక్రవారం రోజున సమ్మక్క సారలమ్మ పూజారులు దారం సిద్దు ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ వనదేవతలకు డప్పు చప్పుల డోలు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ శివశక్తుల పూనకాలతో అమ్మవారికి బోనాలను సమర్పించుకున్నారు భక్తుల పెద్ద సంఖ్యలో అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుని తలనీలాలను సమర్పించుకున్నారు కోళ్లను యాటపోతులను బలి ఇచ్చారు సమ్మక్క సారలమ్మ జాతరలో వేలాది మంది భక్తులు సమ్మక్క సారమ్మ దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు నేషనల్ హైవే 365 పక్కనే చింతల గట్టు సమ్మక్క సారలమ్మ జాతర ఉండటంతో వాహనాల చోదకులకు అంతరాయం ఏర్పడి భారీగా ట్రాఫిక్ జాం అవడంతో ఎస్సై గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసుల సహకారంతో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు జాతరలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జాతర ఎప్పటికప్పుడు పరీక్షిస్తున్నారు జాతరలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.

**అమ్మవారి సన్నిధిలో మండల అధికారులు**

మండలంలోని వట్టి వాగు చింతల గట్టు సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గత మూడు రోజులుగా సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల సన్నిధిలో పర్యవేక్షిస్తున్న గూడూరు మండల తాసిల్దారు నాగ భవాని మేడం

వట్టి వాగు చింతల గట్టు సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులకు గత మూడు రోజులుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్న తమ సిబ్బందితో తక్షణ వైద్యాన్ని అందిస్తూ అమ్మవార్ల సన్నిధిలో ఎం ఓ డాక్టర్ యమున మేడం



## ప్రతీ కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి..
## టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి..





మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 30మేజర్ న్యూస్):పట్టణంలోని ప్రతీ కాలనీలో స్థానికులు సమష్ఠిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ కాలనీ వాసుల సహకారంతో అంబేద్కర్ కాలనీ సెంటర్ లో రెండు, కాలనీ శివారు మెయిన్ రోడ్డులో రెండు మొత్తం నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలను అరికట్టవచ్చున్నారు.ఏదైనా సంఘటనలు జరిగితే నేరస్తులను తేలికగా గుర్తుపట్టవచ్చున్నారు. కాలనీ అభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో ప్రతీ ఇంటి యాజమాని భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జీ ఓ నెంబర్
## 98 ని రద్దు చేయాలి



గార్ల, 30 జనవరి (మేజర్ న్యూస్) శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్నేరు జల సాధన మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఏటా మూడు పంటలు సాగు చెయాల్సి ఉండగా పాలక ప్రభుత్వం జారి చేసి జీ ఓ నెంబర్ 98 ఈ ప్రాంత భూములు ఎడారిగా మారే ప్రమాదం ఉందని, వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాలేరు రిజర్వాయర్ కింద ఉన్న భూములకు పుష్కలంగా జలాశయానికి మున్నేరు నీరు తలరించడం కోసం పాలేరు లింక్ కెనాళ్ళను చేపట్టాలను చూస్తుందను ఆయన వాపోయారు. కెనాల్ నిర్మాణాన పనులను తక్షణమే రద్దుచేసి, గతంలో ఉన్న జీవో నెంబర్ 1076 ప్రకారం రెండేర్లగడ్డ దగ్గర మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్నేరు జలసాధన కమిటీ కో-కన్వీనర్స్ పానుగంటి రాధాకృష్ణ, కందునూరి శ్రీనివాస్, గిన్నారపు మురళితారకరామారావు, జడ సత్యనారాయణ, కత్తి సత్యం, నక్క శివకృష్ణ, ఇర్రి రవి తదితరులు పాల్గొన్నారు.

# మినీ మేడారంలో చారిత్రాత్మక ఘట్టం

### చాలా ఏళ్ళ తర్వాత పునరుద్ధరించిన ఫైరింగ్ సంప్రదాయం
### గాల్లోకి ఐదు రౌండ్లు కాల్పులు జరిపిన ఈస్ట్ జోన్ డిసిపి



ఆత్మకూరు, జనవరి 30, మేజర్ న్యూస్ ('సూర్య): మినీ మేడారంగా పేరుగాంచిన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రం పహాడ్ గ్రామంలో జరుగుతున్న సమ్మక్కఉసారలమ్మ జాతర ఈసారి చారిత్రాత్మక ఘట్టానికి వేదికైంది. దాదాపు చాలా ఏళ్ల క్రితం నిలిచిపోయిన సంప్రదాయ ఫైరింగ్‌కు మళ్లీ ప్రాణం పోసే అవకాశం ఈ జాతర ద్వారా లభించింది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి ప్రత్యేక చొరవతో ఈ పాత సంప్రదాయాన్ని పునరుద్ధరించగా, భక్తులు, గ్రామస్తుల్లో అపార ఆనందం వ్యక్తమైంది. సమ్మక్క అమ్మవారి ఆగమనం సందర్భంగా ఆదివాసీ సంప్రదాయాలు, పూజా విధానాల నడుమ అమ్మవారికి ఘన స్వాగతం లభించింది. ఈ సమయంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ నేతృత్వంలో ఐదు రౌండ్ల కాల్పులు జరిపి అమ్మవారికి సాదరంగా స్వాగతం పలికారు. ఈ ఫైరింగ్ కార్యక్రమం జాతర వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చి, గత జ్ఞాపకాలను తిరిగి గుర్తు చేసింది. సమ్మక్క అమ్మవారి ఆగమనంతో అగ్రంపహాడ్ గ్రామం భక్తిశ్రద్ధలతో మునిగిపోయింది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటూ, సంప్రదాయ వేషధారణలో పాల్గొన్నారు. గ్రామమంతా డప్పులు, గిరిజన నృత్యాలు, జయజయధ్వానాలతో మార్మోగింది. జాతరకు ఎలాంటి అవాంతరాలు లేకుండా పోలీసులు, రెవెన్యూ అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. చాలా ఏళ్ల తర్వాత తిరిగి ప్రారంభమైన ఫైరింగ్ సంప్రదాయం ఈ జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అగ్రంపహాడ్ మినీ మేడారం జాతర చరిత్రలో మరో ముఖ్యమైన అధ్యాయంగా నిలిచింది.

# ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించండి...



### అభివృద్ధి చేస్తా..
### 20 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా బాలు చౌహన్ నామినేషన్ దాఖలు..
### -- వాసవి ఆలయంలో ప్రత్యేక పూజలు





మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 30మేజర్ న్యూస్):మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే, అభివృద్ధి చేసి చూపిస్తానని 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి మూడు బాలు చౌహాన్ అన్నారు.శుక్రవారం మునిసిపాలిటీ 20వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గా మూడు బాలు చౌహన్ నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ కు ముందు వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఆయన స్నేహితుడు దివంగత చుక్కల ఉదయ్ చందర్ నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా బాలు చౌహన్ మాట్లాడుతూ ఉదయ్ చందర్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగుతానని అన్నారు.

20వవార్డు ఓటరు దేవుళ్ళు తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నామినేషన్ కేంద్రానికి చేరుకుని తన నామినేషన్ ను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ వర్ధంతి



గార్ల, 30 జనవరి (మేజర్ న్యూస్) శుక్రవారం స్థానిక గాంధీ పార్కులోని జాతి పీత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గార్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ బానోతు పార్వతి హతిరామ్ నాయక్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పల్ల నర్సయ్య, మర్రిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్య రామ్ సింగ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు భూక్యా అశోక్, సతీష్, అజ్మీర గోపికృష్ణ, సన్నీ, బాలు తదితరులు పాల్గొన్నారు.

**జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి . నివాళులు అర్పించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి .**



నల్లబెల్లి జనవరి 30 సూర్య మేజర్ న్యూస్ జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నల్లబెల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. అహింసను ఆయుధంగా, సత్యాన్ని మార్గంగా చేసుకొని భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుడు మహాత్మాగాంధీ గారని కొనియాడారు. వారి జీవితం మనకు ధైర్యం, సహనం, మానవత్వం నేర్పిన అమూల్యమైన పాఠమని, గాంధీ గారి ఆదర్శాలను మన జీవితాల్లో ఆచరించడమే వారికి నిజమైన నివాళి అనిమండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా నిర్వహించే 'అమరవీరుల సంస్మరణ దినం' సందర్భంగా దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన వీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీమాతో కుటుంబానికి ధీమా

**- ప్రతి ఒక్కరూ పాలసీ కలిగి ఉండాలి**

**- బ్రాంచ్ మేనేజర్ భాను**



మరిపెడ,జనవరి 30,మేజర్ న్యూస్(సూర్య):జీవిత బీమాతో కుటుంబం ధీమాగా ఉంటుందని,ప్రతి ఒక్కరు ఎల్ఐసి ఇన్సూరెన్స్ తీసుకుంటే విధి వక్రీకరించిన వారి కుటుంబం ధీమాగా ఉంటుందని మహబూబాబాద్ బ్రాంచ్ మేనేజర్ భాను అన్నారు. శుక్రవారం మరిపెడ మండలంలోని గుర్రప్ప తండాకు చెందిన బానోతు నవిలి ఇటీవల మరణించగా ఆమె పేరు మీద మంజూరైన రూ. 13 లక్షలు నవిలి కుటుంబ సభ్యుల ఖాతాలోకి వచ్చిన సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్ గుగులోతు వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి బ్రాంచ్ మేనేజర్ భాను,డిఎం ఉపేందర్ నరసింహారావు లు ముఖ్య అతిథులుగా హాజరైన మాట్లాడుతూ పాలసీదారులకు రక్షణ ఎల్ఐసి సంస్థ పనిచేస్తుందన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని రోజులని, ఉన్నట్టుండి కుటుంబ యజమాని మృత్యువాత పడితే అతనిపై ఆధారపడిన భార్య,పిల్లల,కుటుంబ సభ్యుల జీవనం దుర్భరమవుతుందని,అదే ఎల్ఐసి పాలసీలో చేరితే కుటుంబానికి నిండైన భరోసా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ వారి స్తోమతకు తగ్గట్టుగా పాలసీ తీ సుకుంటే కుటుంబానికి రక్షణ కల్పించడంతో పాటు వారి భవితకు,ఆర్థిక భద్రతకు ఎంతగానో దోహదపడుతున్నాయి. అదేవిధంగా అనుకోని విధంగా కుటుంబ యజమాని మరణించినా బాధిత కుటుంబం వీధిన పడకుండా,సజావుగా జీవనం సాగించడంతో పాటు వారి పిల్లలను సైతం చదివించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయి.పాలసీ క్లెయిమ్ ద్వారా వచ్చిన డబ్బులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎల్ఐసి ఏజెంట్ గుగులోతు వీరన్న ఈ ప్రాంతంలో ఉండడం ఎంతో గొప్ప అని, పాలసీ కట్టించడం కాదని వారితో మళ్ళీ కట్టించడం గొప్ప అని అన్నారు. 2 వేల పాలసీలు కట్టించి సుమారు 20 క్లెయిమ్స్ తో కోటి రూపాయలు వారికి అందించాడని,ఈ ప్రాంతంలో మంచి ఎల్ఐసి పాలసీదాలను తయారు చేశారని ఏజెంట్ గుగులోత్ వీరన్న ను శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ శరత్,మాజీ సర్పంచ్ బానోత్ రమేష్,హలవత్ శంకర్,సేవ్యా,వెంకన్న,ఇంద్ర, కవిత,సేల,తండా పెద్దలు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# చల్లగా దీవించు తల్లి



**అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



ఆత్మకూరు జనవరి 30, మేజర్ న్యూస్ (సూర్య):శుక్రవారం ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కుటుంబ సమేతంగా స్థానిక అధికారులతో ప్రజా ప్రతినిధులతో కలిసి దర్శించుకున్నారు. మొక్కులు తీర్చుకొని,తల్లుల దీవెనలు భక్తులకు ఎల్లవేళలా ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమ్మక్క - సారలమ్మ తల్లుల ఆశీస్సులతో పరకాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, మరింతగా అభివృద్ధి చెంది ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించానని అన్నారు. పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో స్థానిక అధికారులు ఆర్డీవో డాక్టర్ కే. నారాయణ, తహసిల్దారు ఎన్. జగన్ మోహన్ రెడ్డి, జాతర కార్యనిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వరరావు, ఎంపీడీవో ఎం .శ్రీనివాస్ రెడ్డి, సీఐ ఆర్ .సంతోష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద- సుధాకర్ రెడ్డి ,జాతర చైర్మన్ వంచ రంగారెడ్డి, ఉప సర్పంచ్ మాదాసి సుహాసిని -ఏలియా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం స్వామి, అగ్రంపహాడ్ సర్పంచ్ గంగుల మహేందర్ ,అక్కంపేట సర్పంచ్ ముద్దం సాంబయ్య ,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, మాదాసి ఏలియా( బాబు), ముద్దం కృష్ణంరాజు, సమన్వయ సభ్యులు నరసింహారెడ్డి జాతర పూజారులు వెంకన్న ,సారంగపాణి, సాంబశివరావు ,స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# అనుక్షణం. ప్రజారక్షణలో.. గూడూరు పోలీస్...



**జాతరలో కట్టుదిట్టమైన రక్షణ చర్యలలో సీఐ సూర్య ప్రకాష్**

**జాతరలో తప్పిపోయిన అమ్మాయిని చేరదీసిన ఎస్సై గిరిధర్ రెడ్డి**



గూడూరు జనవరి 30 మేజర్ న్యూస్( సూర్య): మండలంలోని దామరవంచ శివారు చింతల గట్టు వట్టివాగు సమ్మక్క సారలమ్మ మహా జాతరలో నాలుగు రోజుల నుండి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చిన లక్షలాది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గూడూరు సిఐ సూర్య ప్రకాష్ ఎస్సై గిరిధర్ రెడ్డి లు తమ సిబ్బందితో రోజులో 24 గంటలు అనుక్షణం పర్యవేక్షిస్తున్నారు శుక్రవారం రోజున జాతరలో తప్పిపోయిన అమ్మాయిని చేరదీసి అమ్మాయిని బుజ్జగిస్తూ తన తల్లిదండ్రుల పేర్లను తెలుసుకొని జాతరలోని మైక్ ద్వారా పేర్లను పిలిచి తల్లిదండ్రులకు అప్పజెప్పిన ఎస్ఐ గిరిధర్ రెడ్డి.

## ప్రజా సమస్యలపై పోరాడే అభ్యర్థులను గెలిపించండి

మరిపెడ,జనవరి 30,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని,సిపిఎం మండల కార్యదర్శి,కామ్రేడ్ గుండగాని మధుసూదన్ పిలుపునిచ్చారు.మరిపెడ మున్సిపాలిటీ లోని, నాలుగవ వార్డు నుండి సిపిఎం అభ్యర్థిగా,కామ్రేడ్ బాణాల శైలజ,ఐదవవా వార్డు నుండి కామ్రేడ్ అలువాల మహేష్, ఎనిమిదవ వార్డు నుండి కామ్రేడ్ అల్వాల యాకమ్మ, 12వవార్డు నుండి కామ్రేడ్ బాణాల రాజన్నపోటీ చేస్తున్నారు.అనునిత్యం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని,వార్డులలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థుల్ని గెలిపించి అభివృద్ధికి,పట్టం కట్టాలని కట్టాలని ఆయన హితోవు పలికారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, కామ్రేడ్స్ బోడపట్ల రాజశేఖర్, ఐద్వా మండల కార్యదర్శి దొంతు మమత, రైతు సంఘం మండల నాయకులు ఎస్.కె షరీఫ్, భయ్యా సురేష్,కేవీపీస్ మండల కార్యదర్శి,బాణాల ఎల్లయ్య చింతరాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## కొత్తపేటలో ఘనంగా మహాత్మ గాంధీ వర్ధంతి వేడుకలు.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 30.బయ్యారం మండలం గంధంపల్లి- కొత్తపేట గ్రామంలో సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి సర్పంచ్ ప్రవీణ్ నాయక్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం,అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి మరింత అవసరమని గాంధీజీ సేవలను స్మరించుకున్నారు.ప్రతి పౌరుడు గాంధీజీ గారి ఆశయాలను తమ జీవితాల్లో అమలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కారుబోతుల రామ్మూర్తి,ఉపసర్పంచ్ రావి వీరభద్రం,వార్డ్ సభ్యులు చల్లా సురేష్,రాంబాబు,భూకే శ్రీను,స్వరూప, కిషన్,నాగమ్మ,మదన్,బుర్ర దుర్గారావు,రఘుపతి,ప్రశాంత్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ నుండి కుర్ర మహేష్ బహిష్కరణ...

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 30మేజర్ న్యూస్):పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందున కుర్ర మహేష్ ను సిపిఎం పార్టీ నుండి బహిష్కరించడం జరిగిందని సిపిఎం మండల కార్యదర్శి దుడ్డేల రాంమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## అక్కపై తమ్ముడు,అతని భార్య విచక్షణ రహితంగా దాడి.

### -న్యాయం చేయాలని పోలీసులకు పిర్యాదు.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 30.బయ్యారం మండలంలో రోజు రోజుకి కుటుంబ బంధాలు,బంధుత్వాలు మంట కలిసి పోతున్నాయి.అలాంటి సంఘటనే మండల కేంద్రంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన వల్లేపల్లి పద్మ తన తల్లి దండ్రులు కొల్ల విజయ,సుశీల ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో ఇద్దరూ మృత్యువాత పడ్డారు.బ్రతికున్నన్ని రోజులు తమ కూతుళ్ళే సర్వసం అనుకుని జీవించిన దంపతులు వారు కనుమూసేసరికి, కొడుకు ప్రత్యక్షమయ్యాడు.ఈ నెల 29న అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లో ఉండగా తన తమ్ముడు కొల్లా పూర్ణచంద్రరావు అతని భార్య అజిత ఇద్దరు కలిసి ఆమెపై విచక్షణ రహితంగా దాడి చేసినట్లు బాధితురాలు వల్లేపల్లి పద్మ తెలిపారు. ఇంట్లో ఉండొద్దని ఇంటి సామాన్లన్నీ బయటపడవేసి చేతులు కాళ్లు విరిచి విచక్షణారహితంగా దాడి చేసినట్లు ఆరోపించారు.ఈ దాడిలో పక్కటెముకలో కనపడని గాయాలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. గతంలో కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నట్లు,ఈ దాడి మరింత కుంగదీసిందని,భర్తకు దూరమై 42 సంవత్సరాలు తల్లిదండ్రుల వద్దనే జీవన జీవనం సాగిస్తున్న ఆమె పట్ల తమ్ముడు కర్కషంగా వ్యవహరించినట్లు ఆవేదన వ్యక్తం చేసింది.తన తండ్రి చనిపోయే ముందు ఎవరికి ఎంతెంత ఇవ్వాలో ఆస్తి పంపకాల్లో వీలునామా రాసి పరమపదించారని దాని ప్రకారమే నడుచుకుంటానని,నాపై దాడి చేసిన వారి పట్ల చట్టపరంగా శిక్షించాలని వేడుకుంది.దీనిపై దాడి విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# జనసంద్రంగా ఆగ్రంపహాడ్ జాతర





ఆత్మకూరు జనవరి 30, మేజర్ న్యూస్ (సూర్య):మినీ మేడారంగా పేరుగాంచిన ఆత్మకూరు మండలం అగ్రం పహాడ్ గ్రామంలో కొలువైన సమ్మక్కఉసారలమ్మ జాతర ఈసారి రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల ఎమ్మెల్యే కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి చొరవతో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ గురువారం ఐదు రౌండ్లు గాలిలో కాల్పులు జరిపి సమ్మక్కను గద్ద పైకి తీసుకురావడంతో లక్షలాదిమంది భక్తులు కోలాహలంగా ఆనందోత్సాహాల మధ్య సమ్మక్క సారలమ్మ తల్లి బిడ్డలను పైడిద్ద రాజు చౌడలమ్మ దేవతలను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు... జనసంద్రంగా మారినటువంటి అగ్రం పహాడ్ జాతరలో ఎదురు కోళ్లు, కోడేల మొక్కులు, పిల్లల తలనీలాలు సమర్పించుకొని వన దేవతల కృపకు పాత్రులు అవ్వడానికి అహల్లాడుతున్నారు. అనంతరం చక్కని వంటలతో పానీయాలు తీసుకుంటూ పిల్లాపాపలతో ఆనందోత్సవాల మధ్య సమ్మక్క జాతరలో గడుపుతున్నారు తిరుగు ప్రయాణానికి సిద్ధమవుతూ మనదేవతలకు పునః దర్శనా ప్రాప్తి కల్పించమని కోరుకుంటూ తరలి పోతున్నారు.

# గద్దెలపై సమ్మక్కసారక్క..






### -వైభవంగా నామాలపాడు సమ్మక్క సారక్క జాతర.

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 30.బయ్యారం మండలం నామాలపాడు గ్రామపంచాయతీలో సమ్మక్క సారక్క తల్లుల రాకతో తనువంతా పులకింత తల్లుల తన్మయత్వం తెలియని భక్తి భావంతో భక్త జనం పూనకాలతో ఊగిపోయిన భక్తజనం ఇది మండలంలోని నామాలపాడు సమ్మక్క,సారాలమ్మ మహాజాతరలో శుక్రవారం ఆవిష్కృతమైన ఘట్టం.మూడవ రోజు మహాజాతర సందర్భంగా వనదేవతలను దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్తజనంతో జాతర ప్రాంగణం కిక్కిరిసిపోయింది.గద్దెల ప్రాంగణానికి చుట్టూ ఎక్కడ ఏ చెట్టు నీడన చూసినా తల్లులను దర్శించుకోవడానికి వచ్చిన వారే కనిపించారు.చిన్న పిల్లలు మొదలు వృద్ధుల వరకు జాతర జనంతో నిండిపోయింది.జనం రద్దీ ఎక్కువగా ఉండడంతో తల్లుల వద్ద దర్శనం కొరకు క్యూలైన్లు ఏర్పటు చేశారు.గద్దెల ప్రాంగణం కూడా కిక్కిరిసిపోవడంతో తల్లుల దర్శనానికి భక్తులకు సమయం పట్టింది.పూజారులు రహస్యపూజలు నిర్వహించి ఆ తర్వాత కుంకుమ భరిణ రోపంలో సమ్మక్కతల్లిని భారీ ఊరేగింపు మధ్య గద్దెలకు తరలించారు.ఈ సమయంలో జాతర ప్రాంతమంతా పూనకాలతో ఊగిపోయింది.వనం నుండి జాతరకు తరలివచ్చి గద్దెలపై కొలువుదీరిన దేవతలను భక్తులు దర్శనం చేసుకోనున్నారు.మరికొంత మంది భక్తులు తల్లులకు వడి బియ్యం మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ చైర్మన్ తుర్సం సర్వేష్ బాబు,ప్రధాన ఆలయ పూజారి తుర్సం సాంబలక్ష్మి,సర్పంచ్ వర్స దీపప్రకాష్ దొర,ఇర్ప రాజేష్,తుమ్మల శ్రీనివాస్,ఊకె రామ్మూర్తి,గొగ్గల లవకుమార్,ఈసం భాస్కర్,గుంట సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో దళితులను చిన్న చూపు చూడవద్దు...




### తహసిల్దార్ దిలావర్ మొహమ్మద్ అబిద్ అలీ ...

చెన్నారావుపేట, జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య..గ్రామాల్లోని దళితులను చిన్నచూపు చూడవద్దని తహసిల్దార్ దిలావర్ మొహమ్మద్ అబిద్ అలీ అన్నారు. శుక్రవారం కోనాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో గ్రామ సర్పంచ్ మైదశీ రాకేష్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో ఉన్న దళితులను మిగతా కులాలకు చెందిన వారు అంటరాని వారిగా చూడవద్దన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సమానమేనని ఒకవేళ చిన్న చూపు చూసినట్లయితే వెంటనే సమాచారం అందించాలన్నారు. చిన్న చూపు చూసిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అంటరానితనం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని సరోజ, సిహెచ్ఓ భద్రయ్య, మల్లమ్మ,ఏపీఓ అరుణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ, గిర్దావర్ రషీద్,జునియర్ సహాయకులు అంజాద్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి ప్రమీల, గ్రామపంచాయతీ సిబ్బంది, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు

# కొత్తపేటలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించిన సీఐ రవీందర్.







బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 30.క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహభావం పెంపొందుతుందని గార్ల బయ్యారం సీఐ రవీందర్ అన్నారు.కొత్తపేట క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన మహబూబాబాద్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం సీఐ మాట్లాడుతూ క్రీడలు దేహదారుధ్యానికి దోహదం చేస్తాయన్నారు.ఈ పోటీల గురించి కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు.ఓటమి గెలుపునకు నాంది పలుకుతుందని గుర్తుచేశారు.ఈ సందర్భంగా సీఐ రవీందర్, ఎస్ఐ తిరుపతి, ప్రవీణ్ నాయక్ కొద్దిసేపు క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్తేజపరిచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కారుబోతుల రామ్మూర్తి,ఉపసర్పంచ్ రావి వీరభద్రం,వార్డ్ సభ్యులు చల్లా సురేష్,బొమ్మకంటి రాంబాబు,భూకే శ్రీను,స్వరూప, కిషన్,నాగమ్మ,మదన్,బుర్ర దుర్గారావు,రఘుపతి,ప్రశాంత్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికలో భారతీయ జనతా పార్టీ 30 వార్డుల నుండి పోటీ

**- డాక్టర్ గోగుల రాణా ప్రతాప్**





నర్సంపేట జనవరి 30, సూర్య (మేజర్ న్యూస్) మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల పర్వం చివరి ఘట్టానికి చేరుకున్న సందర్భంగా నర్సంపేట మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 30 వార్డ్ లలో నామినేషన్ వేయడం జరిగింది.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ , బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కాంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు. మరియు జిల్లా ముఖ్య నాయకులు అందరూ కలిసి పోటీ చేసే అభ్యర్థులకు నామినేషన్ పత్రాలు అందజేసి వారి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించాలంటే నిజాయితీగల, సేవాభావం ఉన్న బిజెపి అభ్యర్థులను ప్రజలు గెలిపించాలి. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నప్పటికీ, స్థానిక సంస్థలలో కూడ అదే అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందాలంటే బిజెపి అధికారంలోకి రావడం అవసరం. మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాలు, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి సమస్యలపై బిజెపి స్పష్టమైన ప్రణాళికతో ప్రజల ముందుకు వస్తోంది" అని తెలిపారు.అలాగే ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు అందరూ ఐక్యంగా పనిచేసి ఘన విజయం సాధించాలన్నారు. కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి పార్టీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహా రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రే శ్రీనివాస్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జిల్లా ఇన్చార్జీలు జిల్లా పదాధికారులు, నియోజకవర్గ పదాధికారులు, పోటీ చేసే అభ్యర్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 2వ డివిజన్ బిఆర్ఎస్ ఇంటి ఇంటి ప్రచారం





**- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం**

**- మాజీ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లో చేరిన ఎన్.రెడ్డి వీరారెడ్డి**

**- గడప గడపకు కేసీఆర్ సంక్షేమ,**

**-పెద్ది అభివృద్ధి పనుల గురించి వివరణ**

**- గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కారుగుర్తు పట్ల ప్రజల నుండి అనూహ్య స్పందన**

నర్సంపేట జనవరి 30, సూర్య (మేజర్ న్యూస్)నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గోలి అనిత శ్రీనివాస్ గెలుపు కోసం ముత్తోజిపేట గ్రామంలో 2వ డివిజన్ ఎన్నికల పార్టీ ఇంచార్జి నల్లబెల్లి మండల మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వంలో అమలైన సంక్షేమ పథకాలు, నర్సంపేటలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు గుర్తు చేయడం జరిగిందన్నారు.ఈ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు.ఈ ప్రచారంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పోశాల లక్ష్మి నారాయణ, తాళ్ళపెల్లి రాంప్రసాద్, ఎం.డీ చాంద్ పాషా, బూర సుమన్, గంగిడి విజేందర్ రెడ్డి, గుర్రం శ్రీనివాస్, బలభద్ర రవీందర్, సిఎచ్. కుమారస్వామి, ఎన్ రెడ్డి వీరారెడ్డి, తిక్క శ్రీను, జొన్నల గడ్డ అశోక్ రెడ్డి, గంగిడి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు..



చెన్నారావుపేట జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన వ్యాపారస్తులు ముత్యం సాంబయ్య కుమారస్వామి ల తల్లి గారు యాకమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాదరపు ప్రతాప్ రెడ్డి మృతురాలి స్వగృహానికి చేరుకొని ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దొంతి శ్రీను,మార్కెట్ డైరెక్టర్ కోరే కుమారస్వామి ,కుండే కుమారస్వామి, గ్రామ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నర్సయ్య గౌడ్,జోరు వీరయ్య గౌడ్,మంకు కర్ణాకర్ రెడ్డి గుగులోత్ రవి,వార్డు సభ్యులు,యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు లక్క రాజు,రమేష్,రాజు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది...



చెన్నారావుపేట జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య..చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం సాంబయ్య తల్లి ముత్యం యాకమ్మ శుక్రవారం మరణించగా వారి భౌతిక కాయన్ని సందర్శించి పూలమాలవేసి నివాళర్పించారు, అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ మాజీఎంపీపీ, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, సొసైటీ డైరెక్టర్, మండల పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు...

## నేటి నుంచి సీ ఎం కప్పు క్రీడలు

## ప్రారంభం-ఎం పీ డీ ఓ మంగమ్మ



ప్రభుత్వం పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని-విద్యార్థులకు నేటి నుంచి సీఎం కప్పు క్రీడాపోటీలను నిర్వహించనున్నట్లు ఎండీఓ మంగమ్మ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ తమ విద్యార్థుల ను తీసుకోని మండల పరిధి మర్రిగూడెంలోని శ్రీ వేట వెంకటేశ్వర స్వామి మినీ స్టేడియంకు ఉదయం (శనివారం) 9 గంటలకు హాజరు కావాలని ఆమె కోరారు. క్రీడాకారుల పేర్లను ముల్కనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగావత్ శ్రీను కు అందచేయాలని ఆమె తెలిపారు.

## బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



చెన్నారావుపేట జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య ఇటీవలే చెన్నారావుపేటక మండల కేంద్రానికిచెందిన శ్రీ రామోజీ లక్ష్మి అనారోగ్య కారణంతో మృతి చెందగా స్థానిక పార్టీ నాయకత్వం ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక నాయకుల ద్వారా శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని సహాయంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రఫీ,వరంగంటి సంతోష్,కుసుమ నరేందర్,హంస సాంబయ్య,మాధాసి కుమారస్వామి, లక్క కుమారస్వామి,జైపాల్ రెడ్డి,కోరే రమ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్లను దర్శించుకున్న టియుడబ్ల్యూజే (ఐజేయు) మండల అధ్యక్షుడు యాకాంబ్రశీ



గూడూరు జనవరి 30 మేజర్ న్యూస్ ( సూర్య): మండలంలోని చింతల గట్టు వట్టివాగు సమ్మక్క సారలమ్మ మేడారం జాతరలో శుక్రవారం రోజున టీయూడబ్ల్యూజే (ఐజేయు ) మండల మండల అధ్యక్షులు యాకాంబరం కుటుంబ సమేతంగా అమ్మవార్లను దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా అమ్మవార్ల సన్నిధిలో మొక్కులు చెల్లించుకుంటున్నామని అమ్మవార్ల దయతో మేము సుఖసంతోషాలతో ఉన్నామని ఆయన అన్నారు.

# కాంగ్రెస్ తో సిపిఐ చర్చలు విఫలం...

### ఒంటరిగా పుర పోరుకు సిపిఐ సిద్ధం..

### 13 వార్డుల్లో నామినేషన్లు దాఖలు చేసిన సిపిఐ అభ్యర్థులు..

### సిపిఐ అభ్యర్థులను గెలిపించండి...

### సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి...



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 30మేజర్ న్యూస్):మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తో పొత్తు కోసం సిపిఐ పార్టీ చేసిన చర్చలు విఫలం కావడంతో శుక్రవారం నామినేషన్స్ దాఖలు చివరి తేదీ కావడంతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డుల్లో నామినేషన్లు దాఖలు చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో హైదరాబాద్ అర్పణ పల్లి మరియు మహబూబాబాద్ లో పలు దఫాలుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్, డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమా,మాజీ డిసిసి అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి లతో సిపిఐ చర్చలు జరిపిందన్నారు.అయినప్పటికి ఇంకా చర్చలు కొలిక్కి రాలేదన్నారు .కాంగ్రెస్ తో గత అన్ని ఎన్నికల్లో సిపిఐ కలిసి పని చేసిందని, ఈ ప్రాంతంలో మురళి నాయక్, బలరాం నాయక్ గెలుపుకు సిపిఐ కృషి చేసిందన్నారు. ఈ ప్రాంతంలో ప్రజా వ్యతిరేక బిఆర్ఎస్ పార్టీ ని గద్దె దించడంలో సిపిఐ ముందుండి పోరాడిన సంగతి ప్రజలందరికీ తెలిసిందే అన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలు వచ్చినా నేపథ్యంలో సిపిఐ, కాంగ్రెస్ పలు దఫాలుగా చర్చలు జరుపుతుందని చర్చలు ఇంకా కొలిక్కి రాలేదని సిపిఐ అడిగినా డబుల్ డిజిట్ వార్డులలో అవకాశం ఇచ్చేందుకు కాంగ్రెస్ ముందుకు రావాలని అన్నారు. నామినేషన్ల పర్వం పూర్తి అయినందున కాంగ్రెస్, సిపిఐ తో చర్చలు జరిపి,సిపిఐ కాంగ్రెస్ కలిసి పోవాలని అందుకు వేంనరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే, ఎంపీ, ఐజజ అధ్యక్షురాలు చొరవచూపాలని కోరారు.ఈ సందర్భంగా 13 వార్డుల్లో సిపిఐ అభ్యర్థులు నామినేషన్లు దాఖల చేసిన18,19,21, 22,23,24,25,26,27,29 31,33, 36 వార్డుల్లో నామినేషన్ లు దాఖలు చేయడం జరుగుతుందని తెలిపారు.13 వార్డుల్లో నామినేషన్ వేసిన అభ్యర్థులు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగాచారి, తండా సందీప్, వెలుగు శ్రవణ్, ఎండి ఫాతిమా, నర్రా శ్రావణ్, ఆబోతు అశోక్, జలగం ప్రవీణ్, ఎండి మహమూద్, వంకాయలపాటి చిరంజీవి, మేక వీరన్న, కే దాసు రమేష్, నాగెల్లి యాకమ్మ,చిదిరాల అరుణ,నర్రా సంధ్య, చింతకుంట్ల శ్రీదేవి, వెలుగు అశ్విని, ఆబోతు సరళ,బానోత్ పావని, తోట రాజకుమారి, చిదిరాల జ్ఞానేశ్వర్,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ సిద్ధాంతాలు, ఆశయాలు ఎప్పటికీ ఆదర్శం



### గాంధీజీకీ ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

శాయంపేట, జనవరి 30,మేజర్ న్యూస్ సూర్య : జాతిపిత మహాత్మా గాంధీ సిద్ధాంతాలు, ఆశయాలు ప్రతి ఒక్కరికి ఎప్పటికీ ఆదర్శంగా నిలూస్తాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి బుచ్చిరెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పూల మాలలు వేసారు. అనంతరం గాంధీజీకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ అహింసా విధానంతో కోట్ల మంది దేశప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడని గుర్తు చేశారు. గాంధీజీ బోధనలైన సత్యం,అహింస,శాంతి, సేవ అనే సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ నిత్యం పాటించాలని, స్వదేశీ, మహిళా సాధికారత, గ్రామ స్వరాజ్యం, పేదరిక నిర్మూలన వంటి గాంధీజీ ఆశయాలను నిజం చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, నిమ్మల రమేష్, మస్కే కుమారస్వామి, మారపెల్లి వరద రాజు,డీటీ రెడ్డి,బాసని మార్కండేయ, ఎండి రఫీ, దామెరకొండ కొమురయ్య, సుదర్శన్, కుమారస్వామి పాల్గొన్నారు.

# తెలంగాణను సస్యశ్యామలంగా తీర్చిదిద్దింది కెసిఆర్



### - మరిపెడను అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది బిఆర్ఎస్

### - రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఉన్న మండలం......

### - మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ కి పట్టం కట్టాలి

### - గ్రామపంచాయతీ తీర్పుగా పురపాలక తీర్పు రావాలి

### - ఎన్నికల ఇంచార్జ్ ఏనుగుల రాకేష్ రెడ్డి

మరిపెడ,జనవరి 30,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణను సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్ ది అని మున్సిపాలిటీ ఇంచార్జ్ ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు.శనివారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు గెస్ట్ హౌస్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన డోర్నకల్ మాజీ శాసనసభ్యులు రెడ్యా నాయక్ తో కలిసి మాట్లాడారు మరిపెడ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమని,మండలానికి రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉందని ఆయన గుర్తు చేశారు.మరిపెడ మున్సిపాలిటీలో ఇండోర్ స్టేడియం,పార్కు, డ్రైనేజ్,విద్యుత్ దీపాలు, ఎస్సీ కమిటీ హాల్,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి మరిపెడ రూపురేఖలను మార్చారన్నారు.ప్రజలు విజ్ఞతతో ఓటెయ్యాలని వచ్చే ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమే అని, గ్రామపంచాయతీలో పార్టీ గుర్తులేని ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ కు 40 శాతం సీట్లు సాధించిందని,పార్టీ గుర్తుపై జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కడతారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలకు మోసం చేసిందని రెండేళ్లలో ఏ ప్రభుత్వం కూడా ఇంత వ్యతిరేకత మూట గట్టుకోలేదన్నారు.మరిపెడ అభివృద్ధిలో బిఆర్ఎస్ పార్టీ ఎనలేని కృషి చేసిందని కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లపాటు ఒక్క పని కూడా చేయలేదన్నారు. వచ్చే రెండేళ్లలో ప్రజలు తప్పక మార్పు చూపిస్తారని, 30 ఏళ్లపాటు ఈ ప్రాంతానికి ప్రజలకు సేవ చేసిన నాయకులను గెలిపిస్తారన్నారు,రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రామడుగు అచ్యుతరావు,కుడితి మహేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు,ఉగ్గంపల్లి సర్పంచ్ అయుబ్ పాషా, నాయకులు పానుగోతు వెంకన్న,లతీఫ్,వస్రం, గంధసిరి కృష్ణ,దిగజర్ల ముఖేష్,రేఖ వెంకన్న,ఎడెల్లి పరుశురాములు,రాంపల్లి రవి,హుస్సేన్,రవి,కోడికంటి సతీష్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు